

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 7 | జూలై | 2025 | పేజీలు : 16


# తొలి పూజలు

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 06, మేజర్ న్యూస్: తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి. ఆలయాలకు భక్తులు ఉదయాన్నే చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఉదయం నుండే భక్తులు రావడంతో ఆలయాలన్ని కిటకిటలాడాయి. భక్తులు పెద్ద సంఖ్య లో స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ శుద్ద మిగతా 2లో..

# డప్పు చప్పుళ్లతో దద్దరిల్లిన బీరన్న బోనాలు

బోనాల జాతరకు ప్రభుత్వం నుండి అన్ని సహాయ సాహకారాలు అందిస్తున్నాం

వరంగల్ లో తొలి బొనం బీరన్న కే కావడం సంతోషంగా ఉంది

బోనం ఎత్తడం ఒక ప్రత్యేకత అయితే ఇక్కడ గొర్రెను కురమ పూజారులు గావ్ పట్టడం మరో ప్రత్యేకత

మంత్రి కొండా సురేఖ

బీరన్న స్వామి బోనాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి లు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 06, మేజర్ న్యూస్: వరంగల్ లో తొలి బోనం బీరన్న కే కావడం సంతోషంగా ఉందని రాష్ట్ర అటవీ , పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం వరంగల్ నగరం లోని 12వ డివిజన్ లోని దేశాయిపేట, 42 వ డివిజన్ లోని రంగశాయి పేట బీరన్న స్వామి బోనాల మిగతా 2లో..



మనా, నీల పతాకా అవతారంలో దర్శనమిచ్చిన

# శ్రీ భద్రకాళి అమ్మవారు

11వ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

ఆలయానికి పోటెత్తిన భక్తులు



6 లో

# ముగిసిన మొహర్రం వేడుకలు

మండలంలో పీర్ల చావిళ్ల వద్ద పండుగ వాతావరణం

భక్తి శ్రద్ధలతో పీర్ల ఊరేగింపు ఉత్సవం

చిందులు వేస్తూ యువత సంబరాలు



రేగొండ/కొత్తపల్లిగోరి, జులై 06, మేజర్ న్యూస్ (సూర్య) : ఉమ్మడి రేగొండ మండలం లోని వివిధ గ్రామాల్లో పది రోజుల పాటు ఘనంగా జరిగిన ముహర్రం (పీర్ల పండుగ) వేడుకలు పదవరోజు(యౌమీ అషురా) తో ఆదివారం ముగిశాయి. హిందూ, ముస్లింలు తారతమ్యం లేకుండా అందరూ కలిసికట్టుగా గ్రామాల్లో పీర్ల సవారీ ఉత్సవాన్ని బ్రహ్మండంగా జరుపుకున్నారు. రేగొండ, కొత్తపల్లిగోరి, సుల్తాన్పూర్, మిగతా 2లో..

# ఎద్దును ఢీ కొట్టిన వందే భారత్ ఎక్స్ ప్రెస్

తప్పిన పెను ప్రమాదం

ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు



2 లో

# నేడు గవర్నర్ రాక

కేయూ స్నాతకోత్సవంలో పాల్గొననున్న గవర్నర్



2 లో



## ముగిసిన మొహర్రం వేడుకలు

మొదటి పేజీ తరువాయి..

భాగిర్థిపేట, చెన్నాపుర్, నిజాంపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో పీర్ల చావిళ్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. గ్రామాల్లోని వీధుల గుండా పీర్లను ఊరేగించారు. భక్తులు పీర్లకు దట్టీలు సమర్పించి మలీజా, మటికలతో ఫతేహాలు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు కుల మతాలకతీతంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. మొహర్రం నెల ప్రారంభంలో పీరీలను ఆశుర్ ఖానాలో కూర్చోబెట్టి పది రోజుల పాటు ఆశుర్ ఖానా వద్ద గుండం ఏర్పాటు చేసి గుండం చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ,అసేయ్ దూలా అంటూ చిందులు తొక్కుతూ యువకులు రంగులు చల్లుకొని సంబురాలు జరుపుకున్నారు. పీర్ల పండుగ సందర్భంగా గ్రామాల్లో వివిధ రకాల వేషధారణలు ప్రజలను ఆకట్టుకున్నాయి. భక్తులు భారీ ఎత్తున హాజరై పీరీలకు కుడుకలు, దట్టీలు సమర్పించారు. చావిళ్ళ వద్దకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. పదవరోజు(యౌమీ అషురా) పీరీలను ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా భక్తుల కోలాహలం మధ్యన ఏటికి తరలించి వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ పీర్ల సవారీ ఉత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు మండలంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. గత పది రోజులుగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా ఆదివారంతో మొహర్రం వేడుకలు ఘనంగా ముగిసాయి.

## తొలి పూజలు

మొదటి పేజీ తరువాయి..

ఏకాదశిని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దేవాలయాలు భక్త జనంతో కిటకిటలాడాయి. ప్రధానంగా వైష్ణవాలయాలకు భక్తులు భారీగా పోటెత్తారు. అర్చనలు , అభిషేకాలు ప్రత్యేక పూజలతో ఇష్ట దైవాన్ని మనసారా స్మరించుకున్నారు. ఏడాదంతా చల్లగా ఉండాలని , కుటుంబమంతా ఆయురారోగ్యాలతో , సిరి సంపదలతో విలసిల్లాలని వేడుకున్నారు.

## ఎద్దును ఢీ కొట్టిన వందే భారత్ ఎక్స్ ప్రెస్



విశాఖపట్నం నుండి సికింద్రాబాద్ వైపు వెళ్లే వందేభారత్ ఎక్స్ ప్రెస్ కు పెను ప్రమాదం తప్పింది. ఆదివారం తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో అప్ లైన్ లో 428/11 వద్ద వందే భారత్ ఎక్స్ ప్రెస్ ఎద్దును ఢీ కొట్టింది. దీంతో ఎద్దు రైలు ఇంజన్ లో ఇరుక్కోవడంతో రైల్ ఇంజన్ ముందు భాగం (క్యాటిల్ గాడ్) విరిగిపోయింది. ఫలితంగా కొన్ని నిమిషాల పాటు వందే భారత్ ఎక్స్ ప్రెస్ సంఘటన స్థలంలో నిలిచిపోయింది.వెంటనే స్పందించిన రైల్వే ఉన్నతాధికారులు హుటాహుటిన రైల్వే సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించి ఇంజన్ లో ఇరుక్కున్న ఎద్దును తొలగింపజేశారు. అనంతరం రైలు యధావిధిగా వెళ్ళింది. కాగా వందే భారత్ ఎక్స్ ప్రెస్ ఎద్దును ఢీకొట్టగా భారీ శబ్దం రావడంతో పాటు రైలు కుదుపు గురి కావడంతో రైలులోని ప్రయాణికులు ఆందోళన చెందారు. ఈ సంఘటన లో ప్రయాణికు లకు ఎవరికి ఏమి కాకపోవడం తో రైల్వే అధికారులు, ప్రయాణికులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# డప్పు చప్పుళ్లతో దద్దరిల్లిన
# బీరన్న బోనాలు

మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ నగర ప్రజలందరికి బీరన్న బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీరన్న ఆశీస్సులు నగర ప్రజలందరి పై ఉండాలన్నారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర





వ్యాప్తంగా జరుగుతున్న బోనాల జాతరకు ప్రభుత్వం నుండి అన్ని సహాయ సాహాకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. బోనం ఎత్తడం ఒక ప్రత్యేకత అయితే ఇక్కడ గొర్రెను కురుమ పూజారులను గాన్ పట్టడం మరో ప్రత్యేకత అన్నారు. రాష్ట్రంలో మొదటి బోనం వరంగల్ భద్రకాళి అమ్మ వారిదే అనుకున్నా కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సంకల్పం ఆగిందన్నారు. సోషల్ మీడియా ప్రచారం ఆ ఆంశంపై ప్రభావం పడిందని త్వరలో పునరాలోచన చేసి ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కావేటి కవిత, గుండు చందన , పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.





## నేడు గవర్నర్ రాక

### కేయూ స్నాతకోత్సవంలో పాల్గొననున్న గవర్నర్

హనుమకొండ, జూలై 06, మేజర్ న్యూస్, నేడు నిర్వహించనున్న కాకతీయ విశ్వ విద్యాలయ 23 వ స్నాతకోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వ విద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నట్లు కేయూ ఉప కులపతి కె. ప్రతాప్ రెడ్డి తెలిపారు. అకాడమిక్ సెనెట్ సమావేశంతో స్నాతకోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 387 మందికి గవర్నర్ వ్యక్తిగతంగా పిహెచ్ డి పట్టాలు అందిస్తారని చెప్పారు. గవర్నర్ సోమవారం ఉదయం 8,30 గంటలకు హైదరాబాద్ రాజ్ భవన్ నుండి రోడ్డు మార్గాన బయులు దేరి 11 గంటలకు వరంగల్ నిట్ కు చేరుకుంటారు. 11.15 గంటల వరకు స్వల్ప విరామం. 11.30 నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకు స్నాతకోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.00 గంటల వరకు భోజన విరామం, 2.10 గంటలకు వరంగల్ నీట్ కు చేరుకుని , 2,30 వరకు విశ్రాంతి తీసుకుంటారు. 2.30 నుంచి 3.15 గంటల వరకు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ఉన్నతాధికారులతో సమావేశం, అనంతరం రోడ్డు మార్గాన తిరిగి రాజ్ భవన్ కు వెళ్తారు.



## బోనం ఎత్తుకున్న మేయర్

### బీరన్న ఆలయం లో ప్రత్యేకపూజలు

వరంగల్ టౌన్, జూలై 06, మేజర్ న్యూస్ సూర్య: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బల్దియ పరిధి 19 వ డివిజన్ ఓ సిటీ లో గల బీరన్న స్వామి ఆలయం లో ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం ఎత్తుకున్నారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు మేయర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.



## సముద్రాల గ్రామంలో ఘనంగా మొహర్రం వేడుకలు



స్టేషన్ ఘనపూర్, జులై06,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో మొహారం పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కులమతాలకతీతంగా గ్రామస్తులు పీరీలను ఎత్తుకుని ఊరేంగింపు చేశారు.అదేవిధంగాసాయంత్రం అసైదుల అంటూ అల్వా చుట్టూ తిరిగి తమ భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బత్తుల బాలరాజు,నారాయణ,రాజు,వెంకటేష్, కుమారస్వామి, నరేష్, ఐలయ్య, యాకయ్య, అఖిల్, కిష్టయ్య, సూరయ్య, షరీఫ్, ఖాదర్, యాదగిరి,వెంకటనర్సయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండలానికి నాలుగు ప్రాథమిక పాఠశాలలు ప్రారంభం



వెంకటాపురంనూగూరు జూలై 6 సూర్య మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యా శాఖ ఉత్తర్వులు ప్రకారం ములుగు జిల్లావెంకటాపురం మండలానికి నాలుగు ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించుటకు అనుమతి వచ్చింది,అవి యాకన్నగూడెం,మొట్లగూడెం,శాంతి నగరం యోగితా నగర్.బడి ఈడు పిల్లలు 20 మంది కంటే ఎక్కువ ఉన్న గ్రామాలలో పాఠశాల ప్రారంభించుటకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది, ప్రస్తుతం ఆ గ్రామంలో గల ఏదైనా ప్రభుత్వ భవనంలో లేదా గ్రామస్థులు సూచించిన ప్రైవేట్ భవనం లో ప్రారంభం చేయడం జరుగుతుంది, ఆ పాఠశాలకు అందుబాటు లో ఉన్న పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని తాత్కాలికంగా డిప్యూటేషన్ చేయడం జరుగుతుంది, జిల్లా విద్యా శాఖ అధికారి ములుగు జిల్లా అధికారులఆదేశాల మేరకు సోమవారం ది 07.07.2025 తేదీన పాఠశాల లను ప్రారంభిస్తున్నట్లు వెంకటాపురం మండల విద్యాశాఖ అధికారి శ్రీ జి వి వి సత్యనారాయణ ఒక ప్రకటన లో తెలియ చేయడం జరిగింది.

## జాలరుల చేతికి చిక్కిన దెయ్యం చేప



కన్నాయిగూడెం, జులై 07(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బోట సతీష్ అనే జాలరికి అరుదుగా దొరికే దెయ్యం చాప (డెవిల్ ఫిష్ ) వలలో చిక్కింది. ఈ చాప తినడానికి, పెంచుకోడానికి పనికి రాదని ఈ అరుదయినా చాప రకం ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాల్లో అధికంగా లభిస్తాయని సమాచారం. ఈ చాప జాతి వలన ఇతర చాపలను వృద్ధి చెందకుండా చేస్తాయని సమాచారం.. ముఖ్యంగా దెయ్యం చాప అనేది క్యాట్ ఫిష్ సంతతికి చెందినది అని సమాచారం..

# వేయి స్తంభాల దేవస్థానంలో తొలి ఏకాదశి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని దంపతులు

హనుమకొండ, జూలై 06, మేజర్ న్యూస్ సూర్య: పవిత్ర తొలి ఏకాదశి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి సతీమణి నాయిని నీలిమ రెడ్డి తో కలిసి హనుమకొండలోని ప్రసిద్ధ వెయ్యిస్థంభాల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంపదతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల శ్రేయస్సు కోసం ఈ ఏకాదశి పర్వదినాన్ని విశిష్టంగా జరుపుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు నాయిని దంపతులకు పూర్ణ కుంభంతో, వేద మంత్రోచ్చారణలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజ అనంతరం ఎమ్మెల్యే దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయిని దంపతులు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు స్వహస్తాలతో ప్రసాదాన్ని పంపిణీ చేస్తూ, వారితో కలిసి భక్తి పూర్వకంగా మమేకమయ్యారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన బోసు శివాంజలి



స్టేషన్ ఘనపూర్, జులై 06, మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బోసు సాంబశివరాజు- విజయ దంపతుల కూతురు బోసు శివాంజలి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం జరిగింది. శివాంజలి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకుంది. పేద కుటుంబంలో జన్మించిన శివాంజలి తండ్రి సాంబశివరాజు కు రెండవ కూతురు. పెద్ద కూతురు డిగ్రీ మొదటి సంవత్సరం, మూడవ కూతురు 9 వ తరగతి చదువుతున్నారు. వీరంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదువు సాగించారు. ఇటీవల నిర్వహించిన పదవతరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శివాంజలి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన సందర్భంగా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, బంధువులు విద్యార్థినిని అభినందించారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరుకున్నారు. సదరు బాలిక ప్రభుత్వ పాఠశాలలో చదివి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికకావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిసరగండ్ల సంపత్ హర్షం వ్యక్తం చేశారు.

## దళితుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



స్టేషన్ ఘనపూర్, జులై06,మేజర్ న్యూస్(సూర్య):బాబు జగజ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎంపిడివో కార్యలయం ముందు గల బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో రాజయ్య మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ ఈ దేశ చరిత్రలో మరిచిపోని నాయకుడని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక సమానత్వానికి ప్రాతినిధ్యంగా, అసంఖ్యాక శ్రమజీవుల గొంతుకగా తన జీవితాన్ని అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదన్నారు.ఆనాడువర్ణ వివక్షకు ఎదురైన ఓ నిరుపేద దళిత రైతు కుటుంబంలో పుట్టి, తన ప్రతిభతో దేశ ఉపప్రధానిగా ఎదగడం గొప్ప విషయమన్నారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.ఆయన వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన సంస్కరణలు, రక్షణ మంత్రిగా దేశ రక్షణను బలోపేతం చేసిన నిర్ణయాలు భారత రాజకీయం మీద చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు.దేశ ప్రధాని కావలసిన ఆయనను దళితుడు అయినందున ఇందిరాగాంధీ చరణ్ సింగ్ ను ప్రధానిగా చేయడం జరిగిందన్నారు.డా.బీఆర్ అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగం రచించగా వాటిని కొనసాగే విధంగా చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు .జగ్జీవన్ రామ్, అంబేద్కర్ లు దళితులకు రెండు కళ్ళలాంటివరని అన్నారు.జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కనకం స్వరూప గణేష్,నాయకులు గుర్రం చిట్టి బాబు,గుర్రం శంకర్,చింత శ్రీనివాస్, హీరా సింగ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్,మండలాధ్యక్షుడు గుండె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక
# బోనాల పండుగ



**బీరన్న ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గాంధీనగర్, భూపాలపల్లిలో వైభవంగా బీరన్న బోనాల పండుగ**

భూపాలపల్లి /గణపురం రూరల్ జులై 06 మేజర్ న్యూస్ సూర్య:మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగని బీరన్న ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా గొల్ల కురుమలు తమ కులదైవమైన బీరన్న స్వామికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారు. ఆదివారం గణపురం మండలం గాంధీనగర్, భూపాలపల్లి పట్టణంలో జరిగిన బీరన్న స్వామి బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. గాంధీనగర్ గ్రామంలో ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు, గ్రామస్థులు కురుమలు శాలువాలు కప్పి పూల బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. భూపాలపల్లిలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే డోలు వాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతీక బోనాలని



అన్నారు. ఈ బోనాల పండుగను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలను బీరన్న స్వామి చల్లంగా చూడాలని ఎమ్మెల్యే వేడుకున్నారు.



## మేడారంలో భక్తుల సందడి

**తరలివచ్చిన భక్తులు**



తాడ్వాయి జూలై 06మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల సన్నిధిలో భక్తులు అమ్మగార్ల గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం దేవతల గద్దెల పై పసుపు,కుంకుమ, బంగారం (బెల్లం) సమర్పించి ఈ ఏడాది పాడిపంటలు సమృద్ధిగా పండాలని,పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ దేవతలను వేడుకున్నారు. అనంతరం జాతర పరిసరాలలో వంటావార్పు చేసుకుని విందు భోజనాలు చేశారు. దీంతో మేడారం పరిసరాలలో భక్తులతో సందడి సందడిగా మారింది. స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.



## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



హనుమకొండ, జూలై 06, మేజర్ న్యూస్ సూర్య: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారి చిత్రపటానికి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, ఇతర నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్



మహబూబాబాద్ జులై 6 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మండలం పర్వతగిరి సొమ్లు తండా లో జరిగే పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఈ నెల 08 న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రిలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లతో జరగబోయే బహిరంగ సభ ఏర్పాట్లను,హెలిప్యాడ్ స్థలాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డిలు ఆదివారం పరిశీలించారు. అనంతరం మహబూబాబాద్ శాసనసభ్యులు డా మురళీ నాయక్ నివాసం లో మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోనీ అన్ని వార్డుల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ఈ నెల 08న జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయలని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చు అలర్ట్ గా ఉండాలని, మానుకోట నియోజకవర్గంలో 90 శాతానికి పైగా కౌన్సిలర్ స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందే విధంగా సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే డా.మురళి నాయక్ సూచించారు.ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి వార్డు లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు. ఈ సభకు అధిక జన సమీకరణ చేయాలని జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులులకు,కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాలకు తొలి ఏకాదశి శోభ

### కొమ్మాల నరసింహుడికి 108 కళశాలతో అభిషేకం,లక్ష పుష్పార్చన

గీసుగొండ జూలై 06 మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం ఆషాఢమాస తొలిఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఇంటిల్లిపాది ఉపావాస దీక్షలతో ఇలవేల్పు దేవున్ని పూజించారు.కోటగండి మైసమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.కోళ్ళు,మేకలు బలి ఇచ్చారు.కొమ్మాల శ్రీ





లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నూతనంగా తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం రోజున శ్రీ స్వామివారికి 108 కళశాలతో అభిషేకం,లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు,దేవాలయ మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు లింగారెడ్డి,కడారి రాజు,రవీందర్ రెడ్డి,ప్రభాకర్,దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసచార్యులు, అర్చకులు కాండూరి రామాచార్యులు, విష్ణు పనింద్ర,దేవాలయ సిబ్బంది పాల్గొన్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు.



## కోటగుళ్ళ లో ఘనంగా తొలి ఏకాదశి పూజలు

### భారీగా తరలివచ్చిన భక్తులు

### స్వామివారికి ప్రత్యేక అలంకరణ



గణపురం రూరల్ జులై 06 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఉదయం గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించగా ఏడాది లో తొలి పండుగ కావడంతో



పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## అంబులెన్స్ లోనే పురుడు పోసిన ఆపద్బాంధవులు

ఏటూరునాగరంజూలై 06మేజర్ న్యూస్ సూర్య : పురిటినొప్పులతో బాధపడుతూ దట్టమైన అడవిలో కనీసం రోడ్డు మార్గం కూడా లేని,వాగులు ,దాటుకుని కారు చీకట్లో ఓపికతో వేసిన అడుగులు వారిని అంబులెన్స్ వచ్చి రక్షిస్తుంది అని.వివరాల్లోకి వెళితే ఏటూరునాగారం మండలంలోని వీరాపురం గ్రామానికి సమీపంలోని దట్టమైన అడవిలో కోయగుంపు కు చెందిన సోలం భోజ్జె 26 సంవత్సరాల మొదటి కానుపు పురిటి నోప్పులు రావడంతో 108 కి కాల్ చేసి సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న 108 ఏటూరునాగారం సిబ్బంది ఈఎంటి శివలింగంప్రసాద్, పైలట్ కోటి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గర్భిణీ స్త్రీని రోడ్డు మార్గం వరకు తీసుకురావడానికి చేయూతనిచ్చారు.గర్భిణీ స్త్రీ ఆరోగ్య పరిస్తితిని పరీశీలించి మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో వీరాపురం ఊరి చివరిలో పురిటి నొప్పులు అధికం ఆవడం తో ఎంతో చాక చక్యంగా వ్యవరించిన ఈఎంటి శివలింగంప్రసాద్ సుఖ ప్రసవం చెయ్యగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి ఆనంద భాష్పాలను రాల్చింది. అనంతరం తల్లి బిడ్డలకు కావాల్సిన మందులు అందించి,మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి విషయాన్ని వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. బయట ప్రపంచానికి దూరంలో ఉన్న గొట్టికోయ కుటుంబానికి భారోసాగా నిలిచి సుఖ ప్రసవం చేసిన అంబులెన్స్ సిబ్బందికి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంకుడు గుంతలే ఇంటి చెరువులు

### భూగర్భ జలాల వృద్ధి కి ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

### ఇదొక సామాజిక బాధ్యత.... 5000 నిర్మాణాల లక్ష్యం

### వృధా గా ఉండే రాళ్లు, రప్పలే వినియోగానికి మూలం

### గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర కీలకం

### అధికారులు అవగాహన కల్పించాలి

### స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలి

### మన జిల్లా మన నీరు లో భాగస్వామ్యం కావాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ సూర్య,ప్రతినిధి, జూలై 06, మేజర్ న్యూస్ సూర్య: పంచభూతాలలో మానవ మనుగడకు ప్రధానమైనది గాలి, నీరు ప్రకృతి సిద్ధంగా లభిస్తేనే అందులో స్వచ్ఛ దనం,ప్యూరిటీ ఉంటుంది . కలుషితం లేని గాలి, నీరు దొరకాలంటే చెట్లను విరివిగా పెంచడమే కాకుండా ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా కాపాడడం ఒకటే మార్గం. ప్రతి ఇల్లు, కాలనీ, గ్రామం, మండలం, జిల్లా ఇలా వివిధ స్థాయిలో నుండి వాటిని రక్షించు కుంటేనే మన రాష్ట్రం సుభిక్షంగా పచ్చదనంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో జిలాల్లో స్వచ్ఛమైన గాలి కోసం విరివిగా మొక్కలను పెంచుతు అలాగే వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ₹మన జిల్లా మన నీరు అనే బృహత్తర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శ్రీకారం చుట్టారు.చుక్కనీరు వృధా కాకుండా తక్కువ ఖర్చుతో ప్రతి ఇల్లు, గ్రామ, మండల,జిల్లా కార్యాలయాల్లో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని వివిధ శాఖల వారికీ లక్ష్యం నిర్దేశించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకప్పుడు వారసత్వ సంపదగా భూములు ఆస్తులు ఉండేవి. కానీ ఇప్పుడు గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, కలుషితం లేని నీరు అందించాలిసిన అవసరం ఏర్పడింది ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టూ పచ్చదనం ఉండాలి, ఆ







పచ్చదనం కోసం ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టింది ఇందులో భాగంగా జిల్లాలో 30 లక్షల మొక్కలను నాటే లక్ష్యం గా పెట్టుకొని విజయవంతంగా జరిగేందుకు వివిధ శాఖల అధికారులు కార్యాచరణ రూపొందించారు.పచ్చదనం వల్ల వర్షపాత నమోదు లో కూడా విపరీతమైన మార్పులు ఉంటాయి. తాగు, సాగు కు నీరే మూలాధారం. దీనిని దృష్టిలో పెట్టుకొని వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షపు నీరు వృధాకాకుండా ప్రతి బొట్టు భూమికి ఇంకాలి అన్న లక్ష్యంతో తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంత నిర్మాణాన్ని చేపట్టాము. ప్రతి ఇంటిలో కనీసం ఒక ఇంకుడు గుంత, అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, ఆసుపత్రుల్లో ఎక్కడ వీలుంటే అక్కడ ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ నిర్మాణల వల్ల భూగర్భ జలాలు పెరగడం వల్ల భవిష్యత్తులో తాగు, సాగు నీటి కొరత ఉండదన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉండాలంటే ఇంకుడు గుంతలు ఒకటే మార్గం..వీటి ద్వారా ప్రతి నీటి బొట్టును వృధా కాకుండా భూమిలోకి ఇంకెలా చేయగలం తద్వారా బావులు, బోర్లలో నీరు నిల్వ ఉంటుందని తెలిపారు. ఒక మొక్కను నాటితే వృక్షమై ఫలాలను ఏ విధంగా ఇస్తుందో ఒక ఇంకుడు గుంతను నిర్మిస్తే అది పరోక్షంగా,ప్రత్యక్షంగా, మన భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని , భవిష్యత్తులో గాలి, నీరు కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడదని పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లాలోని అన్ని శాఖల అధికారులని అప్రమత్తం చేసి 5000 ఇంకుడు గుంతల నిర్మాణాన్ని లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాలలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర కీలకమని , గ్రామాలలో వృధా గా ఉండే బండ రాళ్లు, శిథిలావస్థ భవనాల నుండి తొలగించిన సెమెంట్ దిబ్బలను గ్రామపంచాయతీ కి సంబంధించిన ట్రాక్టర్ల తో వాటిని గుంతల వద్దకు తీసుకొచ్చి ఉపయోగించాలి అతి తక్కువ ఖర్చుతో నిర్మించే వీటి వల్ల భవిష్యత్ లో చాలా ప్రయోజనాలు చేకూరుతాయి అన్నారు. ఈ మేరకు గ్రామ, మండల, జిల్లా అధికారులు విస్తృతంగా కృషి చేస్తున్నారు. వారందరికీ నా అభినందనలు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంకుడు గుంతల ఆవశ్యకతను తెలుసుకొని ప్రతిరోజు ఇండ్లలో వృధాగా పోయే నీటిని భూగర్భంలోకి ఇంకెలా ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని తెలిపారు.

## బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

### మండల యూత్ అధ్యక్షులు

### మొర్రి రాజు యాదవ్



జెడిమల్లంపల్లి, జూలై 6 (మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఆందోళనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మొర్రి రాజు యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాత్రికేయులపై, ప్రజలపై కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతున్న ప్రజలను అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ నేతలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రశ్నించే వారి గొంతులను నొక్కి ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. సోమవారం నిర్వహించే ప్రజానిరసన కార్యక్రమానికి జెడి మల్లంపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తరలిరావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కేతిరెడ్డి నరేష్ రెడ్డి కుటుంబానికి

## ఝూన్సీ రెడ్డి పరామర్శ



తొర్రూర్ జులై 6 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక పట్టణం కేంద్రంలోని అభయస్ స్కూల్ కారస్పాండెంట్ కేతిరెడ్డి నరేష్ రెడ్డి తండ్రి కేతిరెడ్డి జనార్ధన్ రెడ్డి ఆదివారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలియగానే, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సి రాజేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంలో ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ జనార్దన్ రెడ్డి మృతి చెందడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం బంధుమిత్రులకు ధైర్యాన్ని నింపి తను అండగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మనా, నీల పతాకా అవతారంలో

# దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

హనుమకొండ, జూలై 06, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శాకంబరి నవరాత్ర మహోత్సవాలు ఆదివారం నాటికి పదకొండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 5 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కాళీ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని 'మనా' గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని 'నీలపతాకా ' నిత్యగాను అలంకరించి అమ్మవారికి పూజారాధనలు నిర్వహించారు. దశ మహావిద్యలలో అద్యవిద్యయైన కాళీ సవర్యా క్రమంలో ఏకాదశికి అధిదేవత ఘనా, ఈ ఘనా అమ్మవారు మేఘాలను రంజింపజేసి వర్షింపజేస్తుంది. ఈమెనే అమృతవర్షిణి అనికూడా అంటారు. సకాలంలో వర్షాలు పడటానికి అతివృష్టి, అనావృష్టి లేకుండా సువృష్టి కలిగి





సుభిక్షమవడానికి అమ్మవారి అనుగ్రహం ప్రధానంగా కావాలి. నీలపతాకా అమ్మవారు వర్షాలను అడ్డుకునే అసురీ శక్తులను ధ్వంసం చేస్తుంది. ఈమె నీలవర్ణము కలిగిన పతాకమును కలిగియుంటుంది. ఆ పతాకమును చూచిన వెంటనే వర్షాలను ఆటంకపరిచే శక్తులు దూరంగా పారిపోతాయి. కాబట్టి నీలపతాకా అమ్మవారిని ప్రజలు బాగా ఆరాధిస్తారు. తొలి ఏకాదశి కావడంతో భక్తులు దేవాలయానికి అధిక సంఖ్యలో వచ్చారు. ఆదివారం నుండి విష్ణుమూర్తి పాలకడలిలో శేష పాన్పుపై నాలుగు నెలల పాటు నిద్రిస్తాడు. ఈ సమయంలో విష్ణుమూర్తి సోదరియైన జగన్మాత ఈ నాలుగు నెలలు విష్ణుమూర్తి యొక్క పరిపాలనా బాధ్యతలు నెరవేరుస్తూ ప్రజలకు సుఖసంతోషాలను కలిగిస్తుంది. అందుకే ఈ నాలుగు నెలల ఆస్తికులు జగన్మాత పరివారాన్ని అనగా గణపతిని, శంకరుడిని, అమ్మవారిని ఇతోధికంగా ఆరాధిస్తారు. ఈ నాలుగు నెలలు ఎక్కడ చూసినా భగవదారాధన ఎక్కువగా ఉంటుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. దేవాలయానికి విచ్చేసిన ఆశేష భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవాలయ ధర్మకర్తలు, ఈఓ శ్రీమతి శేషుభారతిలు పర్యవేక్షించారు.





# గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

### కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్

పరకాల, జూలై 06, మేజర్ న్యూస్ సూర్య: దేశంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనగారిన వర్గాల అభివృద్ధి కోసం దేశ తొలి ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ అన్నారు. ఆదివారం పరకాల మండలం మలకపేట గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆలు పెరగని కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్లక్కపేట భక్తాంజనేయ ఆలయ కమిటీ డైరెక్టర్ బాలరాజ్, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, కాంగ్రెస్ నాయకులు దాస్ ,శంకర్ ,చార్లెస్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీరన్న బోనాల పండుగ



### భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

### ఊరేగింపుగా వెళ్లి మొక్కులు సమర్పించిన గొల్ల కురుమలు

గణపురం రూరల్, జూలై 06మేజర్ న్యూస్ సూర్య :తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా నగరం పల్లి గ్రామంలో గొల్ల కురుమలు తమ కులదైవమైన బీరన్న స్వామికి భక్తి శ్రద్ధలతో ఆదివారం బోనాలను సమర్పించారు. గొల్ల కురుమల కుటుంబాలు ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించారు. గ్రామంలో కురమ సంఘం అధ్యక్షులు బుచ్చయ్య మాట్లాడుతూ.. మన సంస్కృతి,






సంప్రదాయాలను ప్రతీక బోనాలని అన్నారు. గ్రామ ప్రజలను బీరన్న స్వామి చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మేక మల్లయ్య వంగ కుమారస్వామి గొర్రె ఎల్లయ్య యాదవ్ అమృత రవి బండారి రాజయ్య బండారి కొమురయ్య బుడిమే కొమురక్క గుడిమే రాజక్క మేక అనిల్ వెంగళ పెద్ద రవి వెంగళ చిన రవి వెంగళ రాజయ్య వెంగళ కనకమ్మ వెంగళ రాజక్క కోరే సాంబయ్య కోరే అశోక్ గోవిందు సాంబయ్య గోవిందు దేవేందర్ బుడిమె రవి,బుడిమే నరసయ్య దంసాని రాజయ్య దంసాని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన సీపీఎం జనగామ జిల్లా నాయకులు

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 06, మేజర్ న్యూస్ సూర్య: జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆదివారం హైదరాబాదులో సిపిఎం జనగామ జిల్లా నాయకత్వం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే దృష్టికి సిపిఎం జిల్లా నాయకత్వం తీసుకెళ్లారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం లో ఉన్న అనేక ప్రజా సమస్యలు గ్రామాలలో తిష్ట వేసి ప్రజలను బట్టి పీడిస్తున్నాయని తెలిపారు. సీజనల్ వ్యాధులు దోమలు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు అనారోగ్య బారిన పడే ప్రమాదాలు ఉన్నాయన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు లేక ప్రజలు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజల మౌలిక వసతులైన మంచినీరు, డ్రైనేజీ అంతర్గత రోడ్లు వీధి దీపాలు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తీవ్రమైన వర్షాభావం వలన గ్రామాల్లో ఉన్న చెరువుల కుంటలలో నీరు లేక రైతులు నేటికీ నాట్లు వేయని దుస్థితి ఏర్పడింది అన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా వెంటనే నియోజకవర్గంలో ఉన్న చెరువులను కుంటలను నింపి రైతుల పంట పొలాలకు నీరు అందించే





విధంగా కృషి చేయాలన్నారు. జనగామ మండలంలోని గనుగుపహాడ్ బ్రిడ్జి జనగామ కరీంనగర్ జిల్లాలను కలుపుతూ ఉన్నటువంటి వాగుపై బ్రిడ్జి నిర్మాణం సాంక్షన్ అయ్యి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పూర్తి కాకపోవడం వలన వాహనదారులు అనేక సందర్భాలలో ప్రమాదాలకు గుర్రై ప్రాణాలు కోల్పోతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నేటికీ పూర్తి చేయలేదన్నారు. అలాగే చిటకోడూరు వాగు పై ఉన్న వంతెన గత మూడు సంవత్సరాల క్రితం పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు అంతరాయం కలిగిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వంతెన మరమ్మతులకు నిధులు సాంక్షన్ అయిన పనులు ప్రారంభించలేద న్నారు. 2012-2013 సంవత్సరంలో జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ ద్వారా పట్టాలు పొంది ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇండ్లకు ఇంటి నెంబర్ లు వేసి మూలిక వసతులు కల్పనకు కృషి చేయాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి ,జోగు ప్రకాష్, సుంచు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బాసర ఐఐఐటికి శారదా

# విద్యార్థి వర్షిత ఎంపిక





పరకాల, జూలై 06,మేజర్ న్యూస్, పరకాల పట్టణానికి చెందిన శారదా విద్యాలయం విద్యార్థిని కూనూరు వర్షిత ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్క సత్యానారాయణ గౌడ్ తెలిపారు. 10వ తరగతి ఫలితాలలో 580 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచి బాసర ఐఐఐటికి ఎంపిక అయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని సమాజంలోని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. వర్షితను స్ఫూర్తి గా తీసుకొని విద్యార్థులు మరింత ఉత్సాహంగా పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వర్షిత ను అభినందించారు.

# బోనమెత్తిన కురుమలు

### దారి పొడవునా విన్యాసాలు, డోలు చప్పుళ్ళు

### మండల పరిధిలో భీరన్నల సందడి

### భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో ప్రత్యేక పూజ లు



చెన్నారావుపేట, జులై 6, మేజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలోనీ చెన్నారావుపేట, అమీనాబాద్ గ్రామాలలో వీరన్న బోనాలతో సందడి



నెలకొంది, డోలు వాయిద్యాల మధ్య అబ్బురపడేలా బీరన్న ల విన్యాసాలు .. దారి పొడవునా బోనాల వరుస సెంటర్లలో బీ రన్నలు పట్టే గావు చూసేందుకు తరలివచ్చిన జన సందోహం.. కురుమల బీరన్న బోనాల పండగ మండలంలోని పాలు గ్రామాలలో కనుల పండుగలా సాగింది. కురుమలు ఇంటిల్లిపాది బోనాలతో ఆలయాలకు తరలి వెళ్తుంటే . పిల్లాపాపలతో ఊరంతా తరలివచ్చి బోనాలు. బీరన్నల విన్యాసాలను ఆత్రంగా తిలకించారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల పరిధిలో కురుమల బీరన్నల బోనాలు నిర్వహించారు.



మంత్రుల పర్యటన నేపథ్యంలో

## ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



ములుగు, సూర్యప్రతినిధి జులై 6 (మేజర్ న్యూస్): సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. సోమవారం వాజేడు మండలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క పర్యటన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని ప్రజలు విషయాన్ని గమనించాలని కోరారు.

## నేడు ప్రజావాణి రద్దు

### కమిషనర్ చాహత్ బాజ్ పాయి



వరంగల్ టౌన్, జూలై 06, మేజర్ న్యూస్ సూర్య: నేడు (సోమవారం) జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి నేడోక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రావద్దని కమిషనర్ కోరారు.

## బీరన్న బోనమెత్తినఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట జులై 6 మేజర్ న్యూస్ (సూర్య ): ఖానాపూర్ మండలం ధర్మరావు పేట గ్రామంలో మహంకాళి బీరన్న బోనాల పండుగ ఉత్సవాల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**అర్హుల ఎంపికలో పారదర్శకత ఉండాలని**

**అధికారులను కోరిన ఎమ్మెల్యే నాయిని**

**పట్టణంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి**

హనుమకొండ, జూలై 06, మేజర్ న్యూస్ సూర్య: నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలనేది ప్రజా ప్రభుత్వ సంకల్పం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ (రాం నగర్)ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ (ముగ్గు పోసి)చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లు మంజూరు చేయగా ఇంకా అర్హులు ఉంటే మరిన్ని ఇళ్లను తీసుకువస్తానని తెలిపారు. అర్హుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఎంపిక చేయాలని కోరారు. పూర్తి స్థాయి పట్టణ ప్రాంతంగా ఉన్న వరంగల్ నియోజవర్గంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జాప్యంగా ఉందని అధికారులు మరింత వేగవంతం చేయాలని కోరారు. అర్హత ఉండి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళారులని నమ్మవద్దని సూచించారు. పసలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వం చేస్తున్న పనులకు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నూతన విద్యావిధానం అమల్లోకి తీసుకురావాలని 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేస్తే వ్యతిరేకిస్తున్న నేతలకు ప్రజలు బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే నాయిని అన్నారు. దశాబ్ద కాలంగా అభివృద్ధి నోచుకొని నియోజవకర్గంలో ఒక్కొక్కటిగా అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్ యాదవ్ నాయకులు



సుగుణాకర్ రెడ్డి, బాలు నాయక్, రాములు, దేవేందర్ రెడ్డి, మోహన్ నాయక్,వీరు ,సాయి మరియు కాలనీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

### తొలి ఏకాదశి సందర్భంగా

# కాళేశ్వరం క్షేత్రానికి పోటెత్తిన భక్తులు



కాళేశ్వరం జులై 6 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం క్షేత్రానికి తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి త్రివేణి సంగమం లో పుణ్య స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు, పూజలు చేశారు. ఆదివారం సెలవు దినం, ఏకాదశి పండుగ కావడంతో పుణ్యక్షేత్రానికి భక్తులు





అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు గోదావరి తీరంలో భక్తుల కోలాహలం నెలకొంది. ఆలయ పరిసరాలు గోదావరి తీరం వద్ద వాహనాల పార్కింగ్ ల వద్ద భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా కాళేశ్వరం ఎస్సై జి తమాషా రెడ్డి తమ సిబ్బందితో పర్యవేక్షించారు.

### బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనాల కోసం

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రాష్ట్ర ఎస్సీ సెల్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య



వర్ధన్నపేట జూలై 6 మేజర్ న్యూస్ సూర్య: అణగారినవర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు దేశ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రావు పాత్ర ఎంతో కీలకమైనదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామిలు అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ప్రధమ ఉప ప్రధానిగా దేశానికి సేవలందించడంతో పాటు స్వాతంత్ర పోరాటంలో బాబు జగ్జీవన్ రావు పోరాటం, రాజ్యాంగం రచించిన దానిలో బాబు జగ్జీవన్ రావ్ పాత్ర ఉందన్నారు. నెహ్రూ కేంద్ర కేబినెట్లో మొట్టమొదటి దళిత కేంద్ర మంత్రిగా దళిత ఉప ప్రధానిగా దేశ సేవ చేయడమే కాకుండా దళిత సంక్షేమ కోసం పాటుబడిన గొప్ప మహానీయుడని కొనియాడారు. దళిత సంక్షేమం కోసం అనేక పోరాటాలు, ప్రజల పట్ల ఆయన సేవ మరువలేనిదనీ అన్ని రంగాలలో ప్రజల సేవ చేసి మన్ననాలు అందుకున్న ఘనుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.

## జిల్లా వ్యాప్తంగా

## పోలీసుల ప్రత్యేక అవుట్ పోస్టులు...!

### ఇప్పటికే జిల్లాలో అమలవుతున్న పోలీస్ యాక్ట్

### ప్రజా నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసుల యత్నం

### జిల్లా వ్యాప్తంగా అవుట్ పోస్టుల ఏర్పాటు

ములుగు, సూర్య ప్రతినిధి జులై 6 (మేజర్ న్యూస్) : జిల్లా వ్యాప్తంగా ఈనెల 4 నుండి పోలీస్ యాక్ట్ అమలు ఉన్న నేపథ్యంలో పోలీసులు ఎలాంటి ర్యాలీలు, రాస్తారోకో లకు అనుమతి ఇవ్వడం లేదు. శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకొని ఈనెల 4 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఈనెల 4న ప్రకటించారు. పోలీసుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో బి ఆర్ ఎస్ పార్టీ ఈనెల 7న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ప్రజా నిరసన కార్యక్రమానికి పోలీసుల నుండి అనుమతి లభించలేదు. అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా తమ గలాన్ని వినిపించేందుకు బిఆర్ఎస్ ప్రజా నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ పిలుపునిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ నేతలను జిల్లా కేంద్రానికి చేరుకోకుండా అడ్డుకునేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే ప్రతి మండలంలో ప్రత్యేక ఔట్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా ర్యాలీగా జిల్లా కేంద్రానికి తరలిరావాలని చూస్తే అడ్డంకులు తప్పవని ముందస్తు హెచ్చరికలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఏ మేరకు బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించనున్న ప్రజా నిరసన కార్యక్రమం విజయవంతం అవుతుందో వేచి చూడాల్సిందే

# అన్నపూర్ణమ్మ సన్నిధిలో తొలి ఏకాదశి పూజలు

కాటారం, జూలై 06, మేజర్ సూర్య న్యూస్: మండలంలో దామరకుంట పవిత్ర గోదావరి నది ఒడ్డు గల అన్నపూర్ణమ్మ సన్నిదంలో తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ తొలి ఏకాదశి రోజున గోదావరి నది ఉత్తర దిశగా ప్రవహించే స్థలంలో మానేరు నది కలిచే చోట అనేకమంది భక్తులు పుణ్య స్థానాలను ఆచరిస్తారు. అనంతరం నది ఒడ్డున మహా మర్రి చెట్టు కింద కొలువైన అన్నపూర్ణమ్మకు ప్రత్యేక పూజలు చేస్తారు. పురాతన కాలం నుండి భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామరకుంట ఆషాడంలో తోలి ఏకాదశి రోజున గొప్ప జాతర జరుగుతుంది. తొలి ఏకాదశి పురస్కరించుకొని ఆదివారం ఉత్తర వాహినిగా ప్రవహించే పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్థానాలు ఆచరించి అన్నపూర్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .భూపాలపల్లి జిల్లాతో పాటు పెద్దపల్లి జిల్లా, మంచిర్యాల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అన్నపూర్ణ అమ్మకు దర్శనం చేసుకున్నారు.







# ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

స్టేషన్ ఘనపూర్, జులై06,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామంలోడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకుడు కలకోల యాదగిరి,బీజేపీ రాష్ట్ర నాయకుడు ఇనుగాల యుగంధర్ రెడ్డి పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ ఉపప్రధానిగా స్వతంత్ర సమరయోధునిగా అణగారిన బహుజనుల కొరకు ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలని ఎనలేని కృషిచేసిన మహానుభావుడని అన్నారు. చిన్న వయసులో ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి పదవులు అనుభవించి వివిధ శాఖలకు నాయకత్వం వహించి ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీల రాజకీయ ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు.దేశానికి ఉప ప్రధానిగా చేసిన మొదటి దళిత నాయకుడు ఆయన అని అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలని ఆయన ఆకాంక్షను నెరవేర్చాలని వారుకోరారు.ఈ కార్యక్రమంలో కలకోల యాకయ్య, కలకొల యాకస్వామి,బాల్లే వెంకన్న,బాల్లే కొమురెల్లి,బాల్లే పూల, కలకోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ రెడ్డి

జఫర్ గడ్, జులై 5 మేజర్ న్యూస్ సూర్య: నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ పథకం కింద అందించే సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ పథకం కింద 50% రాయితీతో సన్న రకం విత్తన ఓడ్లు ఖాఖ 15048 ఓూక 1638 రకాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 50% రాయితీపై నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యమైన సబ్సిడీ విత్తనాల కొరకు మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పల్లి మాజీ ఎంపీటీసీ ఎడ్ల వెంకటస్వామి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు



గణపురం జులై 06 మేజర్ న్యూస్ సూర్య:తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషం శేషాచార్యులు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.

# మొహర్రం వేడుకల్లో పాల్గొని మంత్రి కొండా సురేఖ

వరంగల్, జూలై 06, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగిన మొహరం వేడుకలలో పాల్గొని పీరీలను దర్శించుకుని పూలు,దట్టీలు సమర్పించి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ,నగర మేయర్ గుండు సుధారాణి లు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముస్లిం క్యాలెండర్ ప్రకారం ఈ మొహరం నెల ముస్లింలకు నూతన సంవత్సరం మొదలవుతుందన్నారు. ఈ పండుగ గొప్ప చరిత్రకు నిదర్శనమని, మహమ్మద్ ప్రవక్త మనవడైన ఇమామ్ హుస్సేన్ ధర్మం కోసం న్యాయం కోసం విముక్తి కోసం జరిగే పోరాటంలో తన ప్రాణాన్ని విడిచారని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మతస్తులు మొహారం మాసంలో దుఃఖాన్ని బాధను స్మరించుకుంటారు. ఈ మాసంలో ముస్లింలందరూ 7,8,9,10, రోజులలో ఇమామ్ హుసైన్ మరణాన్ని స్మరించుకుంటు బాధలో ఉపవాసం ఉంటారు. వరంగల్ తూర్పు లో ముస్లింలు ఎక్కువ శాతం ఉంటారు కాబట్టి ఈ పండుగ ఇక్కడ ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొహరం పండుగ సందర్భంగా పీరీలను తిలకించడానికి కుల మతాలకు అతీతంగా అన్ని మతాల వారు కలిసి ప్రార్ధనలు చేసుకుంటారు.







# ముగిసిన మొహర్రం వేడుకలు

**మొహర్రం ( పీరీల పండుగ ) ఆదివారం ఘనంగా ముగిశాయి**

చెన్నారావుపేట, జులై 6, మేజర్ న్యూస్ సూర్య :మొహర్రం వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని చెన్నారావుపేట, పాత మొగ్ధా పురం, ఉప్పరపల్లి తోపాటు తదితర గ్రామాల్లో ( నవమి ) సవారి ఊరేగింపు వేడుకల్లో పాల్గొనేందుకు రాజకీయ నాయకులు, భక్తులు హాజరయ్యారు. వారి రాకతో మండల కేంద్రంలో సందడి నెలకొంది. భక్తులు మేళ తాళాలతో పెద్ద పీర్లగడ్డ హసన్, హుస్సేన్ పిర్ల చావడిని దర్శించుకుని గుండం చుట్టూ ప్రదక్షణ చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు హాజరై హసన్, హుస్సేన్ లకు గొర్రెలతో. కందూర్లు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు బెల్లం, పుట్నాలు, గోధుమలతో తయారుచేసిన మలిజ నైవేద్యం సమర్పించుకున్నారు. ఈ పీర్ల పండుగలను కుల మతాల కత్తితంగా భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలను జరుపుకున్నారు. మొహరం నెల ప్రారంభంలో పీరీలను అషూర్ ఖానాలో కూర్చోబెట్టి పది రోజులపాటు అషూర్ ఖానా వద్ద గుండం ఏర్పాటు చేసి తెలంగాణ యాసలో చుట్టు తిరుగుతూ పాటలు పాడారు. పదో రోజు పీరియలను డప్పు చప్పుల మధ్య ఊరేగించి సాయంత్రం చెరువుల వద్దకు బావులు వద్దకు తీసుకెళ్లి శాంతింప జేశారు . గ్రామాల్లో వివిధ వేషధారణలో ప్రజలు






పాల్గొన్నారు. రాజకీయ నాయకులు, భక్తులు భారీ ఎత్తున హాజరై పీరీలకు కుడుకలు దట్టీలు సమర్పించారు. అనంతరం ఉదయం నుంచి సాయంత్రం వరకు వీరిలో ఊరేగింపు నిర్వహించారు. దేవస్థానంలో తీసిన గుండంలో పాలు పొంగించి భక్తిశ్రద్ధలతో పూడ్చారు. గుండం చుట్టూ యువకులు అసైదులా ఆడారు. గత పది రోజులుగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది ఆదివారంతో మొహరం వేడుకలు ముగియడంతో పలువురు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కుల పెద్ద ఎండి అయ్యూమ్, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి జున్ను తల రాంరెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు,మాజీ సర్పంచ్ లు కుండే మల్లయ్య, హంస విజయరామరాజు, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు బండి పద్మ, సీనియర్ నాయకులు జున్నుతుల మహేందర్ రెడ్డి, ఎడ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా రుణాలు సకాలంలో చెల్లించాలి

**- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇల్లంద మేనేజర్ బి సౌజన్య**



వర్ధన్నపేట జూలై 6 మేజర్ న్యూ సూర్య: మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆస్తుల కల్పనకు కృషి చేయాలని అందుకు వీవోఏలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇల్లంద మేనేజర్ బి సౌజన్య, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్యలు అన్నారు. ఇల్లందలో సిబిఆర్ఎం (కమ్యూనిటీ బేసిడ్ రికవరీ మెకానిజం) నెలసరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ బ్యాంకు ద్వారా రుణాలు పొందిన సంఘాల సభ్యులు నిర్ణీత వాయిదాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. నెలసరి సమావేశాలలోనే వాయిదాలు చెల్లించేలా వివో ఏలు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను మరింత ప్రోత్సహించా లనే లక్ష్యంతో వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, అంతేకాకుండా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ప్రత్యేక రుణాలను అందించి మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న మహిళా శక్తి పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు ఫీల్ ఆఫీసర్ ధనలక్ష్మి వివో ప్రతినిధులు స్వప్న వివోఏలు శోభ కత్తి స్రవంతి పద్మావతి ఆకుల స్రవంతి రమ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు ప్రాజెక్టు నీటిని గార్ల,బయ్యారం, డోర్నకల్ తదితర సమీప ప్రాంతాలకే ఇవ్వాలి.



-రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల డిమాండ్.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 6.మున్నేరు ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల ఐదున్నర దశాబ్దాల కల అని, గార్ల, బయ్యారం, డోర్నకల్, కురవి, కామేపల్లి తదితర మండలాల సాగునీటి అవసరాల కోసం డిజైన్ చేయబడ్డ ప్రాజెక్టును ఇప్పుడు నక్కల పాలైనట్లుగా ఇక్కడ ఒక్క ఎకరానికి కూడా నీళ్ళివ్వకుండా పాలేరుకు తలలించుకపోవటం అత్యంత దుర్మార్గకరమైన చర్య అని వక్తలు విమర్శించారు.ఆదివారం బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు, విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ ప్రసంగిస్తూ ఈ ప్రాంత ప్రజల డిమాండ్ మేరకు 1969లో ఆనాటి ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య ప్రాజెక్టు సర్వే కోసం 1 లక్షరూపాయలు కేటాయించారని, తర్వాత 1985లో తెలుగు దేశం ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ సర్వేకోసం 10 లక్షలు కేటాయించిందని,1995లో ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని, 2009లో నాటి ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం కోసం 136 కోట్లు మంజూరు చేస్తూ జీవో 1076ను విడుదల చేశారని అన్నారు.వైఎస్ఆర్ మరణంతో ఈ ప్రాజెక్టు మూలన పడిందని, కీ.శే. టంగుటూరి అంజయ్య నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి వరకు చంద్రగిరి, రెండేర్లగడ్డ, మున్నేరు పేర్లతో ఈ ప్రాజెక్టు కోసం జరిగిన సర్వేలు, ప్రతిపాదనలన్నీ ఈ ప్రాంత ప్రజల సాగునీటి, తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఉద్దేశించినవేనని వారన్నారు.ఇప్పుడు హఠాత్తుగా మే 17, 2025న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 98 ద్వారా మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి 162.54 కోట్లు కేటాయించిందని. ఈ ప్రాజెక్టును సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పాలేరు లింకు కెనాల్ కు అను సంధానం చేసి 10 టీఎంసీ ల నీటిని పాలేరు రిజర్యాయిర్ కు తరలించనున్నట్లు,తద్వారా అ రిజర్వాయర్ కింది వున్న 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారని అన్నారు.100 ఏండ్ల క్రితం నిర్మించబడిన పాలేరు రిజర్వాయర్ కు కృష్ణా నది జలాలు అనుసంధానం చేయబడ్డాయని,ఇప్పుడు గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నీటిని పాలేరు రిజర్వాయర్ కు ఇవ్వడానికి లింక్ కెనాల్ పనులు వేగంగా జరుగు తున్నాయని, క్రిష్ణా, గోదావరి నదుల నీళ్ళు కూడా సరిపోక నూతనంగా పాకాల, బయ్యారం చెరువు అలిగేరు నీళ్ళను కూడా పాలేరుకు తీసుకపోవటానికి నిర్ణయం తీసుకోవటం దుర్మార్గమైన చర్య అని వారన్నారు.ఎలాంటి సాగునీటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంత ప్రజలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్ళు యిస్తామని డీపీఆర్ కూడా పెట్టిన ప్రభుత్వం రీడిజైన్లో గార్ల, బయ్యారం మండలాలను తొలగించి సుదూర ప్రాంత్రాలకు, క్రిష్ణా నది ఆయకట్టు స్థిరీకరణకు గోదావరి జలాలను తీసుకెళుతూ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారన్నారు.ఇప్పుడు మన తలాపున ఉన్న మన నీళ్ళను కూడా క్రిష్ణ ఆయకట్టు స్థిరీకరణ కోసం తీసుకెళ్తూ మన నోట్లో మన్ను కొడుతున్నారని, దీనిని తీవ్రంగా ఖండించాలన్నారు.మున్నేరు ప్రాజెక్టు జలాలు ఈ ప్రాంత ప్రజల సాగునీటి అవసరాలకే ఉపయోగపడాలని ఈ పాంత్రానికి అన్యాయం చేస్తూ పాలేరుకు తీసుకెళ్ళే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు.మున్నేరు ప్రాజెక్టు వీటిని గార్ల బయ్యారం, డోర్నకల్ తదితర పరివాహక ప్రాంత అవసరాలకు కేటాయించాలని,మున్నేరు జలాల రక్షణ కోసం ఐక్య పోరాటానికి ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈరెండ్ టేబుల్ సమావేశంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సీపీఎం జిల్లా నాయకులు మండా రాజన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్, మాస్ లైన్ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యనారాయణ, టీడీపీ మండల నాయకులు నామా బాబురావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భీముడు నాయక్,వివిధ పార్టీల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,మోకాళ్ళ మురళీ క్రిష్ణ, గుగులోత్ సక్రు, ఎనుగుల ఐలయ్య, నంబూరి మధు తదితరులు మాట్లాడారు.అనంతరం మున్నేరు ప్రాజెక్టు జలాల రక్షణ కోసం ఐక్య వుద్యమానికి పూనుకోవాలని తీర్మానం ఆమోదించారు.

## బాబూ జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు.

-సూరం సుధాకర్ రెడ్డి.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జులై 6.స్వాతంత్ర్య సమరయోధులు,దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.దళితులు,వెనుకబడిన తరగతులు,అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్ రామ్ అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని పేర్కొన్నారు.జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## త్యాగానికి ప్రతీక మొహర్రం.

## -తిరుమల ప్రభాకర్ రెడ్డి.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 6.దయ,కరుణ,శాంతికి ప్రతీక మొహర్రం అని కాంగ్రెస్ నాయకులు సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.మొహర్రం సందర్భంగా ముస్లింలకు మొహర్రం శుభాకాంక్షలు తెలియజేశారు.మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ అలైహిస్సలాం బలిదానానికి గుర్తుగా నిర్వహించుకునే ఈ మొహర్రంను ముస్లిం సోదర సోదరీమణులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.మొహర్రం స్ఫూర్తిగా మానవతావాదానికి పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు...



మహబూబాబాద్ జులై 6 మేజర్ న్యూస్ (సూర్య) భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయెదులు బాబు జగజ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని మథర్ తేరిసా సెంటర్ లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మహబూబాబాద్ పార్లమెంట్ టిడిపి పార్టీ కన్వీనర్ కొండపల్లి రామచంద్ర రావు పూల మాలలు వేసి,ఘనమైన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధాన మంత్రిగా పనిచేసి మచ్చలేని నాయకుడిగా ఆదర్శ జీవితం గడిపారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్ చంద్ వ్యాస్ ,టిడిపి మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పిట్టల రాము,జిల్లా అంబేద్కర్ సంఘం అద్యక్షులు కామ సంజీవరావు ,టిడిపి పట్టణ యవ నాయకులు దోంతు నరేశ్, వీరస్వామి పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించాలి



బిఆర్ఎస్ మండలఅధ్యక్షులుపరిపాటి వెంకటరెడ్డి


నెల్లికుదురు జులై 6 మేజర్ న్యూస్(సూర్య) మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోడయాలసిస్ సెంటర్ ను ప్రారంభించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుపరిపాటి వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వెంకట్ రెడ్డి తో కలిసి సిపిఎంపార్టీ మండలకార్యదర్శి ఇసంపెల్లి సైదులు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో సుమారుగా50 మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని,దూర ప్రాంతాలకువెల్లి డయాలసిస్ చేయించుకోవడానికిఅనే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇప్పుడు ఉన్న ప్రతి కుటుంబంలో సుమారు ఇద్దరు డయాబెటిస్ ఉన్నందునభవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తక్షణమే డయాలసిస్ సెంటర్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల బాబు గౌడ్,న్యూ డెమోక్రసీ జిల్లానాయకులు ఆలకుంట్ల సాయిలు,ఇరుగు నాగన్న,పేరమల్ల పుల్లయ్యవివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హేమనాయక్ భౌతికకాయానికి నివాళులర్పించిన డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్



నెల్లికుదురు జూలై 7 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నల్లగుట్టతండలోగ్రామపంచాయతీ సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్న బానోతు హేమనాయక్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం డిసిసికాంగ్రెస్ ఉపాధ్యక్షులుగూగులోతూ బాలాజీ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు ఆకుతోట సతీష్ హేమనాయక్ భౌతిక కాయానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ఆర్థిక సహాయం చేసికాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా నిరుస్తుందని భరోసా కల్పించారు.వారి వెంట రాజునాయక్,శ్రీనివాస్, రమేష్,సురేష్,మోహన్,చందు,బాలాజీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మొహర్రం వేడుకలు





డోర్నకల్ జూలై 06: మేజర్ న్యూస్ (సూర్య)మహమ్మదీయుల ప్రధాన పర్వ దినాలలో మొహరం కుడా ముఖ్యమైనది. హసన్, హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక తప్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమమే 'పీర్ల పండుగ' మొహర్రం.ముస్లిం పంచాంగ రీత్యా అరేబియాలో సంవత్సరం మొదటి నెల మొహరం. మొహరం పండుగ, మొహరం నెల మొదటి తేదీనుండి పదవ తేదీ వరకు జరుపుకుంటారు మొహరం పండుగనే"పీర్ల పండుగ " అని కూడా అంటారు. పీర్ అంటే మహాత్ములు, ధర్మనిర్దేశకులు అని అర్థం. ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ప్రతీకగా హస్తాకృతి కలిగిన రూపాలను తయారు చేసి వాటిని అలంకరించి, ఊరేగించి, పూజించే వాటిని పీర్లు అని పిలుస్తారు.మొహరం నెలలో పదవ రోజు షహాదత్ ను సంతాప దినంగా పాటించ వలసిందిగా హుసేన్ అనుచర వర్గం పాటీంచింది.ఆ రోజున పీర్లను ఊరేగించి, ఊరి యందు గల బావి దగ్గరో, చెరువుల దగ్గరో వాటిని శుభ్ర పరచి ఒక పేటికలో వుంచి మరుసటి మొహరం నెల వరకు ముజావర్ వద్ద భద్ర పరచటం జరుగుతూ వుంటుంది. తెలంగాణ లో ముస్లింలు అన్ని ప్రాంతాల లోనూ ఈ పండగను ఎంతో భక్తిగా జరుపుకుంటారు.ఎంతో ఉద్వేగంతో అమరవీరుల్ని స్మరిస్తారు. ఈ సందర్భంలోనే మొహరం గీతాలను అలాపిస్తారు. మహమ్మదీయులకు విగ్రహారాధన లేదు. కాని ముస్లింలలో ఒక తెగ వారు మాత్రం ఈ పీర్లను ప్రతిష్ఠించి ధూప దీప నైవేద్యాలతో పూజిస్తారు

# త్యాగానికి ప్రతీక మొహర్రం





### వెల్లివిరుస్తున్న మత సామరస్యం

దేవరుప్పుల జూలై 6 మేజర్ న్యూస్ (సూర్య):మహ్మద్ ప్రవక్త మనుమడు హజరత్ ఇమామ్ హుస్సేన్ త్యాగానికి ప్రతీకగా హిందూ ముస్లింలు సోదర భావంతో ఆదివారం మొహర్రం పండుగ దేవరుప్పుల మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఇమామ్ హుస్సేన్ తోపాటు ఆయన కుటుంబ సభ్యులందరికీ పది రోజులపాటు నివాళులర్పిస్తారు. మొహర్రం ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా పాల్గొంటారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పీరీలను కొలుస్తారు. పది రోజుల పాటు పూజలందుకున్న పీరీలను మొహర్రం సందర్భంగా చివరి రోజైన ఆదివారం నిమజ్జనం చేశారు. హుస్సేన్ పేరిట గ్రామాల్లో కొలువుదీరే సవార్లను (పీరీలు) భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. పీరీల వద్ద కోరుకున్న మొక్కులు తీరుతాయని ప్రజల ప్రగాఢ నమ్మకం. దేవరుప్పుల మండల కేంద్రంతో పాటు సీతారాంపురం మండల పరిధిలోని ఇతర గ్రామాలలో పదిరోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో తారతమ్య భేదాలు లేకుండా పాల్గొంటారు. పీరీలను నమ్మేవారు మొహర్రం నెల వంక కనిపించిన నుంచి నిమజ్జనం జరిగే వరకు మద్యం, మాంసాహారానికి దూరంగా ఉంటారు. పీరీలకు మలిద ముద్దలు, కుడుకలు, బెల్లంషరబత్ నైవేద్యంగా సమర్పిస్తారు. సబ్జా ఆకులు, పూలు, కుడుకల దండలతో అలంకరిస్తారు. పీరీల వద్ద అగ్నిగుండం (అలావా) ఏర్పాటు చేసి దాని చుట్టూ కాళ్లకు గజ్జెలు కట్టుకుని డప్పుచప్పుళ్ల మధ్య లయబద్ధంగా అసైదులా అంటూ కనువిందు చేస్తూ ఆటలాడుతారు. మండలంలోని సీతారాంపురం గ్రామంలో నిర్వహించిన మొహరం వేడుకలలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షులు బస్వ మల్లేశం గ్రామ పార్టీ అధ్యక్షులు బస్వ వెంకన్న మాజీ ఉపసర్పంచ్ యాకూబ్ పాషా ముస్లిం ముజవార్లు అఫ్జల్ రజాక్ యాకూబ్ గ్రామ పెద్దలు దేవరుప్పుల బూడిద ప్రశాంత్ కడవెండి ఉడుత రాజకుమార్ బస్వ రమేష్ వీరాచారి బస్వ సోమయ్య కొండయ్య తాడెం నరసయ్య ముస్లిం యువకులు పెద్ద యాకూబ్ సోనామియా నజీర్ మియా మునీర్ అజీత్ అబ్బాస్ కాసిం మహమూద్ పెద్ది భాస్కర్ చింతకింది అంజయ్య మల్లి శేఖర్ గ్రామస్తులు ఆయా గ్రామాలలో గ్రామ పెద్దలు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి






### స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి, బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్,

పెద్దవంగర జులై 6, (సూర్య న్యూస్)బిజెపి బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు.పెద్దవంగర మండల కేంద్రంలో సాయి గార్డెన్ లో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో నిర్వహించన మండల సంఘటన పర్వ్-సంస్థగత నిర్మాణం 2025 సమావేశనికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ హాజరై మాట్లాడుతూ రానున్న సంస్థ గత ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు గెలిపి లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి ప్రజలలోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని సూచించారు. మండల సంస్థ గహత్త నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ పి. శ్రీమాన్, మాజీ ఎంపిటిసి సభ్యురాలు సాయిని ఝాన్సీ, ఎం డి రహీం , తొర్రూరు అర్బన్, రాయపర్తి కొడకండ్ల మండలాల అధ్యక్షులు పైండ్ల రాజేష్ నూనె అనీల్, పులిగిల్ల ఉపేందర్ , జిల్లా నాయకులు నవీన్,తలారి సోమన్న,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి గణేష్, ఎస్టి మోర్చ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్, మండల ప్రధాన కార్యదర్శులు ముద్రరబోయిన రాము, కొయ్యడీ ముఖేశ్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు జలగం ఆనంద్ ,పనికర యాకయ్య, జాటోత్ వెంకన్న, మెరుగు సందీప్ కుమార్,బాత్ అధ్యక్షులు కిరణ్ కుమార్ , గణేష్,వీరస్వామి, రంజిత్,హరీష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 07జూలై 2025

## వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో, కూరగాయల విత్తనాల పంపిణీ.



కొత్తగూడ జూలై 06 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలం లోని కొత్తపల్లి గ్రామంలో వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం వనవాసి కళ్యాణ పరిషత్ మండల అధ్యక్షుడు వట్టం రమేష్ మాట్లాడుతూ అభివృద్ధి మద్దతుతో కూడిన నాణ్యమైన కూరగాయల విత్తనాలు అందించడానికి వనవాసి కళ్యాణ పరిషత్ కృషి చేస్తుందని ఇంటి వద్ద కూర గాయలు పండించుకోవడం వలన మరింత రుచికరమైన ఎలాంటి రసాయనాలు ఉండని ఆహార ఉండవచ్చని అన్నారు ఆరోగ్యం బడ్జెట్ రెండు సేఫ్ గా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ ఎకో ఉపాధ్యాయురాలు, మోకాళ్ళ సుమలత, జిల్లా అధ్యక్షులు వాసం రమేష్, వజ్జ వీరభద్ర స్వామి, గ్రామ దొర పటేల్ సిద్ధమైన దేవేందర్, మల్లెల రామయ్య, వజ్జ లచ్చయ్య, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతార్కలో ఘనంగా జరిగిన తొలి ఏకాదశి పూజలు



కాజీపేట జులై 6 మేజర్ న్యూస్ (సూర్య) స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో హిందువులు ఎంతగానో ఎదురుచూసే పండగ, భక్తిశ్రద్ధలతో, ఉపవాస దీక్షలతో జరుపుకునే తొలి ఏకాదశి పండగని పురస్కరించుకొని దేవాలయంలో కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం అయినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉత్సవమూర్తులకు మరియు శ్వేతార్క గణపతి స్వామి వారి ఉత్సవ మూర్తులకు విశేషంగా 108 లీటర్ల పాలతో అభిషేక కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది మరియు సామూహికంగా భక్తులచే స్వయంగా స్వామివారికి అభిషేక క్రతువుని నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి విష్ణు పారాయణం నిర్వహించి స్వామివారికి ప్రాతక్కాల పూజ పూర్తి చేసుకొని మహా మంగళహారతి భక్తులందరికీ వేద ఆశీర్వచనం మరియు తీర్థ గోష్టి అన్నపూర్ణ భవన్ లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అయినవోలు సాయి కృష్ణ శర్మ దేవాలయ పరిపాలన నిర్వాహకులు వారి మంత్రోచ్చానా నడమ అర్చకులు శివం మరియు హరికృష్ణ స్వామి కార్యకర్తలు భాగ్యలక్ష్మి, గౌతం, వెంకట సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా విశేష పూజలందుకున్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి



కాజీపేట జూలై 06 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట నగర నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా లోక కళ్యాణార్థం భక్తులందరికీ ఉచిత సామూహిక రుద్రాభిషేకం నిర్వహించిన అయినవోలు ప్రవీణ్ కుమార్ శర్మ. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయాన్ని రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి రుద్రాభిషేకాలు చేసుకొని శివకేశవుల అనుగ్రహం బ్రాహ్మణ ఆశీర్వచనం హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలు స్వీకరించి తొలి ఏకాదశి యొక్క పుణ్యఫలితాన్ని పొంది ధన్యులయ్యారు.

# గో డ్రైవ్ కార్ రేంటెడ్ సెల్ఫ్ డ్రైవింగ్ ( జి డి సి ) ను ప్రారంభించిన సందల విజయకుమార్



కాజీపేట జులై 06 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలోని 47 వ డివిజన్ లో ని బాపూజీ నగర్ మెయిన్ రోడ్ లో మహమ్మద్ ఇమ్రాన్ స్థాపించిన గో డ్రైవ్ కార్ రేటెడ్ సెల్ఫ్ రైమ్ డ్రైవ్ షోరూం నో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ స్పందన విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ ఇమ్రాన్ స్థాపించిన గొడ్రేవు కార్ రేటెడ్ సెల్ఫ్ డ్రైవింగ్ షోరూం ను స్థాపించడం చాలా సంతోషకరం. ఈ రోజుల్లో చాలామంది ప్రయాణ విషయంలో ఎక్కువగా కార్లను రెంటుకు తీసుకొని వెళుతుంటారు. ఈ క్రమంలో కారుతో పాటు డ్రైవర్ని కూడా రెంటుకు తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. కానీ, మహమ్మద్ ఇమ్రాన్ స్థాపించిన గో డ్రైవ్, కారు రెంటెడ్ సెల్ఫ్ డ్రైవింగ్ అనేది ఒక చక్కటి ఆలోచనతో కూడిన వ్యాపార సంస్థ. ఎందుకంటే మనం కారు రెంటుకు తీసుకుంటే సరిపోతుంది మనమే డ్రైవ్ చేస్తూ మన ప్రయాణాన్ని సులభంగా సంతోషంగా ప్రయాణించే చక్కటి అవకాశాలను వినియోగదారులు వినియోగించుకోవాలని సందెల విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్, పసునూరి మనోహర్, చిన్న, కార్తీక్, మహిపాల్, అక్బర్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.గా

# వైభవంగా తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు





## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (ఉప్పుల మల్లన్న దేవాలయంలో గురుపూజోత్సవం ఆలయ అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ

దేవరుప్పుల జూలై 06 మేజర్ న్యూస్ (సూర్య):తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (ఉప్పల మల్లన్న) ఆలయంలో భక్తులు వైభవంగా భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు, విశేషపూజలు, అర్చనాధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఆదివారం ఉపవాసం ఉండి అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శనం చేసుకున్నారని భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న పండుగ తొలి ఏకాదశి అని, ఆషాఢమాసంలో ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారని తెలిపారు. దీనినే శయన ఏకాదశి, ప్రథమ ఏకాదశి, హరివాసరం అని కూడా అంటారని చెప్పారు. తొలి ఏకాదశి పర్వదినాన ఆలయంలో నిర్వహించిన గురుపూజోత్సవంలో ఆర్ఎస్ఎస్ జనగామ జిల్లా ప్రచారక బృందం, భక్తులు తోటకూరి పాండుకృష్ణ బెలిదే నరసయ్య తదితర భక్తులు పాల్గొన్నారని తెలిపారు.

## ఘనంగా డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



పాలకుర్తి జూలై 06 మేజర్ న్యూస్ (సూర్య) డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు పాలకుర్తి మండల కేంద్రం లో పాలకుర్తి మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆద్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మారం రవికుమార్ మాట్లాడుతూ నిజమైన దేశభక్తుడు తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన దార్శనిక నాయకుడు,ఈ గంభీరమైన రోజున, మేము వారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నాము.డాక్టర్ శ్యామ్ ప్రసాద్ మూఖర్జీ,ఆయన త్యాగాలు మరియు ఆదర్శాలు మనకు స్ఫర్తినిస్తూనే ఉన్నాయి.ఒకే దేశం - ఒకే రాజ్యాంగం" అనే ఆయన దార్శనికత భారతదేశ ఐక్యత మరియు సమగ్రతకు పునాది వేసిందిబిజెపి కుటుంబం తరపున వారి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్, సీనియర్ నాయకులు బచ్చు శ్రీనివాస్, శంకర్ నాయక్, కరుణాకర్, శివ, శ్రీనివాస్ చేతన్ దేవసి తదితరులు పాల్గొన్నారు.

### జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### ఆల్ ఇండియా కిసాన్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాన్యపు బుజెంధర్



పాలకుర్తి జూలై 06 మేజర్ న్యూస్ (సూర్య) 2014లో అధికారంలోకి వచ్చిన భాజాపా మోదీ ప్రభుత్వం ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్లకు వారి సంపదను పెంచడమే తమ లక్ష్యంగా పెట్టుకుంది. కార్మికుల శ్రమను కారు చౌకగా కొల్లగొట్టుకునేందుకు కార్మిక చట్టాలు అటాంకంగా ఉన్నాయనే నెపంతో నాలుగు లేబర్ కోడ్లను రూపొందించుకొని అక్రమంగా వాటి అమలకు పూనుకుంది. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని విలేకరులకు పంపిన పత్రిక ప్రకటనలో భుజే%శీ%దర్ తెలిపారు. 1.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి. 2.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను, స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలి. 3.కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి! 4.స్వామినాథన్ సిఫార్స్ ప్రకారం రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. 5. మహిళల రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి! 6.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ, జాతీయ ఆస్తుల అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని తదితర డిమాండ్లతో జులై 9న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని మాన్యపు బుజెంధర్ పిలుపునిచ్చారు.

# పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు వహించాలి.



### జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం.

హసన్పర్తి, జులై 6, మేజర్ న్యూస్ (సూర్య). పెంపుడు జంతువుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి కలకోట్ల విజయభాస్కర్ అన్నారు. ఆదివారం హనుమకొండలోని వడ్డేపల్లి వైద్యశాలలో డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జంతువుల నుంచి మానవులకు సోకే అంటువ్యాధులను జూనోసిస్ అంటారన్నారు. ఈ వ్యాధులు ముఖ్యంగా గాలి, నీరు, ఆహారం, బ్యాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు, ఇతర ఏజెంట్ల ద్వారా వస్తాయన్నారు. కుక్క కాటు వలన రేబిస్ వ్యాధి వస్తుందని దీనికి వ్యాక్సిన్ తప్ప వేరే మందులు లేవన్నారు. వ్యాధి వ్యాపించకుండా ఉండేందుకు కుక్కలకు 45 రోజులకు ఒకసారి టీకాలను ఇప్పించాలన్నారు. పెంపుడు జంతువుల నుంచి ప్రాణాంతకరమైన వ్యాధులు మానవులకు ప్రబలకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. జంతువులను ముట్టుకున్న తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. పెంపుడు జంతువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి. జంతువులతో పిల్లలు ఆడుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ.. పెంపుడు జంతువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జంతువులతో జాగ్రత్తగా ఉండాలని కోరారు. సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా 78 కుక్కలకు, 28 పిల్లలకు యాంటీ రేవిస్ వ్యాక్సిన్ ను వేశారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ పి శ్రీనివాస్, డాక్టర్ బి నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి లో సూర్పణఖ వేషధారణ



### 41 సంవత్సరాల ప్రస్థానం బండి కొండయ్య

పాలకుర్తి జూలై 06 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో మొహరం పండుగ పర్వదిన సందర్భంగా పీరీలను వీధి వీధినా డప్పు చప్పులతో ఊదు పొగలతో భక్తులు మొక్కుకున్న దస్తీలు, కుడుకలు, బెల్లం స్వామివారికి కానుకలు చెల్లిస్తూ స్వామివారు ఇంటి ముందుకి రాగానే నీళ్ల బిందెలతో స్వాగతం పలుకుతూ ఆఖరి రోజున గౌడ కులస్తులు మటికీలను చేసి నైవేద్యంగా సమర్పించి భక్తులంతా కూడా అలవాచుట్టు భక్తిశ్రద్ధలతో మేళా కాలాలతో డబ్బు చప్పులతో తిరుగుతూ స్వామివారిని ఆలయంలోకి సాగనంపుతారు అనంతరం మరుసటి రోజు కేవలం ఒక పాలకుర్తి మండల కేంద్రంలోని కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్న గౌడ కులానికి చెందిన బండి కొండయ్య గౌడ్ సూర్పనక అనే విచిత్ర వేషధారణ తో బొడ్రాయి, నుండి రాజీవ్ చౌరస్తా,గుడివాడ చౌరస్తా, గ్రామపంచాయతీ కార్యాలయం నుండి అంగరంగ వైభవంగా డప్పు చప్పులతో మేల తాళాలతో యువతి యువకుల కేరింతలతో వెళ్తుండగా ఇందులో ముఖ్య ఘట్టం ఏంటంటే పిల్లలు సంతానం లేనివారు వేషధారణ ప్రారంభమై తొలతగా బయటకు వచ్చే సమయంలో సూర్పనక ను దర్శనం చేసుకొని స్పర్శించడంతో సంతానం కలుగుతుందని అలాగే దుష్టశక్తులు ఆవహించిన వారికి కూడా దూరమవుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకమని గ్రామస్తులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వేలాదిమంది తరలివచ్చి ఇట్టి కార్యక్రమాన్ని తిలకించగా ఆఖరి ఘట్టంగా ఆల్వాల్ దగ్గర లక్ష్మణుడు సూర్పనఖ ను తన బాణంతో విల్లును విడువగా అట్టి విల్లు సూర్పనకకు తాకడంతో కదా సుఖాంతమై అట్టి సూర్పనగా ఆల్వా చుట్టూ తిరిగి ఆ స్వామి వారిని దర్శించుకుని తప్పును క్షమించమని వేడుకోగా వేషాధారణ ముగిసింది.

# శ్రీ సోమేశ్వర ఆలయంలో తొలి ఏకాదశి పూజలు




పాలకుర్తి జూలై 06 మేజర్ న్యూస్ (సూర్య)తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని శ్రీ చండికా సమేత దేవాలయంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. తొలిఏకాదశి పర్వదినాన లోక కళ్యాణార్థమై మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అర్చకుల మంత్రోచ్చారణల మధ్య విశేష అలంకరణ నీరాజనం మంత్రపుష్పములు తీర్థప్రసాదన వితరణ అత్యంత వైభవోపేతముగా నిర్వహించారు. మండలంలోని వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో మామిడి తోరణాలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్ డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, బాబు ,ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరిఅనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సుందరాచార్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దాస్యం ప్రణయ భాస్కర్ జయంతి-వర్ధంతి సందర్భంగా పండ్లు-పలహారాలు పంపిణీ చేసిన సంకు నర్సింగరావు



కాజీపేట జులై 6 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి స్వర్గీయ దాస్యం ప్రణయ భాస్కర్ జయంతి-వర్ధంతి సందర్భంగా కాజీపేట మండలంలోని ఫాతిమా నగర్ లో గల హౌస్ ఆఫ్ జాయ్ మతిస్థిమితం లేని అనాధ ఆశ్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నరసింగరావు ఆధ్వర్యంలో మతసిమితం లేని అనాధ పిల్లలకు పండ్లు రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్భాస్కర్ హాజరై మతిస్థిమితం లేని అనాధ పిల్లలకు పాలు. బ్లడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, మాజీ కార్పొరేటర్ తండమల్ల వేణు, తెలంగాణ ఉద్యమ నాయకులు జుబేర్ నయీమ్, తెలంగాణ ఉద్యమకారుడు బోడ గుట్ట అఫ్జల్ పాషా, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సుంచు కృష్ణ, మైనార్టీ నాయకులు మహమ్మద్ సోని, 47వ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు దువా కనకరాజు, 62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివ, సుధీర్, దువ్వా నరేష్, మైలారం శంకర్, సయ్యద్ యాకూబ్, అబ్దుల్, పప్పుల గోవర్ధన్, రాబర్ట్ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి





## కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను ప్రజలు గమనిస్తున్నారు

## బీఆర్ఎస్ హయాంలో అమలైన పథకాల గూర్చి ప్రజలతో చర్చించాలి

## బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

## బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్

దేవరుప్పుల జూలై 06 మేజర్ న్యూస్ (సూర్య):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంగా ఆదివారం దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ ఎంపీటీసీ పరిధిలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. స్థానిక స్థాయిలో పార్టీ బలోపేతానికి అవసరమైన కార్యాచరణపై ప్రధానంగా చర్చ జరిగింది. గ్రామ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతును మరింత పెంచేందుకు ఏ విధంగా కార్యాచరణ ఉండాలి, ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా చేరవేయాలి అనే అంశాలపై సుందర్ రాంరెడ్డి దయాకర్ గౌడ్ మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. అలాగే, గతంలో బీఆర్ఎస్ పార్టీ పాలనలో అమలైన పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలను గుర్తుచేయాలన్నారు. ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుత పరిస్థితులను విశ్లేషించి, ఏఏ గ్రామాల్లో ఏ విధమైన సమస్యలు ఉన్నాయో తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు బీఆర్ఎస్ నేతలు కృషి చేయాలని నిర్ణయించారు. రోడ్లు, నీటి సమస్య, పింఛన్లు, పథకాలు లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చర్చించారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త స్థానిక సంస్థ ఎన్నికల్లో ఒక సైనికుడిలా పోరాడి గులాబీ జెండా ఎగురవేయాలని ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను ప్రజలు గమనిస్తున్నారని స్థానిక ఎన్నికల్లో ప్రతి వాడ వాడ గులాబీ జెండా ఎగరవేయాలని కార్యకర్తలు కంకణబద్ధులై పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నమడూర్ ఎంపీటీసీ పరిధి ఇన్చార్జ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ మాజీ సర్పంచ్ రాజన్న నాయక్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు వంగ వెంకటేశ్వర్లు వంగ అర్జున్ మాజీ ఎంపీటీసీ గొడుగు సుజాత మల్లికార్జున్ ఏఎంసి మాజీ డైరెక్టర్ మైదం జోగేశ్వర్ మండల యువజన నాయకులు కాముని నరసింహస్వామి గ్రామ పార్టీ అధ్యక్షుడు సంతోష్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ ఔషధీశ్వర మానసా దేవి సహిత నవనాగ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



కాజీపేట జూలై 6 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని యాతంపల్లి గ్రామంలో సర్ప దోష లకు ప్రత్యేక పరిహార క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ ఔషధీశ్వర మానస దేవి సహిత నవనాగ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా సుబ్రహ్మణ్య ఉపాసకులు ఆలయ చైర్మన్ గంట పవన్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ పుణ్య హవచనం సుబ్రమణ్య మూల మంత్రం హెూమం నవ నాగ సుబ్రహ్మణ్య స్వామికి 108 కళాశాలచే గంధాభిషేకం విశేష పుష్పార్చన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో కొలువై ఉన్న నవ నాగులకు సర్ప దోష పరిహారనార్థం అభిషేకాలు నిర్వహించుకున్నారు. సర్ప దోషానికి ప్రత్యేక పరిహారంగా జులై 26వ తేదీన ఆశ్లేష బలి పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ గంట పవన్ శర్మ తెలియజేశారు పూజలో పాల్గొనే భక్తులు ముందుగా 9908998839 గల నంబర్ కి ఫోన్ ద్వారా వివరాలు తెలియచేసి ముందుగానే గోత్రనామాలను నమోదు చేసుకోవాల్సిందిగా వారు కోరారు.

# ఘనంగా జాతీయవాద దార్శనికులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి

కేసముద్రం, జులై 6 :కేసముద్రం మండల కేంద్రమైన జ్యోతిరావు పూలే సెంటర్ లో ఆదివారం జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద, వెటర్నరీ హాస్పిటల్ లో భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు డా. శ్యాం ప్రసాద్ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. కార్యక్రమ అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ సమైఖ్య భారతావని కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. పార్టీ శ్రేణులందరూ డా.శ్యాం ప్రసాద్ముఖర్జీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్ ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహరెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి, గాంతి వెంకట్ రెడ్డి ,దొమ్మాటి దేవేందర్, జాటోత్ నరేష్, బెజ్జం సురేష్, పల్స రవీందర్ గౌడ్, సింగంశెట్టి మధు, లక్కాకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కలిసిన తెలంగాణ రైల్వే జేపీసీ సభ్యులు

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కలిసిన తెలంగాణ రైల్వే జేఏసీ సభ్యులు

కాజీపేట జూలై 06 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లోని వారికి స్వగృహంలో తెలంగాణ రైల్వే జేఏసీ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పట్టు శాలువాతో, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. రైల్వే జేఏసీ కేంద్ర మంత్రిని కలవడం ముఖ్య ఉద్దేశం ఏమనగా బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా ఉన్న సమయంలో కాజీపేట రైల్వే పోస్ట్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పలు దఫాలుగా ఆయన ను కలిసి తెలంగాణ రాష్ట్ర విభజన చట్టం లో పొందుపరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేటలోని నిర్మించాలని బండి సంజయ్ ని అదే విధంగా అప్పటి కేంద్ర టూరిజం మంత్రివర్యులు కిషన్ రెడ్డిని కలిసి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్య కొంతవరకైనా తగ్గుతుందని అప్పటి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైల్వే జేఏసీ పోరాటాల ఫలితంగా అనేక రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు వ్యాపార సంఘాలు ఇలా అనేక సంఘాలతో పోరాడిన పోరాటం ఫలితంగా కేంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని కేటాయించడం ద్వారా అప్పటి బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో కిషన్ రెడ్డి ప్రోత్సాలంతో 2023 జులై 08 న మన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీ హనుమకొండకు తీసుకువచ్చి శంకుస్థాపన చేయించడం జరిగింది. అప్పటినుండి మొదలుకొని ఇప్పటివరకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ 80 శాతం పనులు పూర్తికా వచ్చిన సందర్భంగా... ఏదైతే గతంలో 1983 లో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రకటన చేసి దానిని 1985 లో దానిని పంజాబ్ రాష్ట్రానికి తరలించడం జరిగింది. అక్కడ ఒక జీవో



ప్రకటించి దాని ప్రకారం పంజాబ్ రాష్ట్ర ప్రజలకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కాజీపేటలో నిర్మాణం అవుతున్న కాజీపేట రైల్వే ఫ్యాక్టరీలో అదేవిధంగా జీవో ప్రకారం కాజీపేటలో నెలకొల్పబడుతున్న మల్టీ పర్పస్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలలో కొంత శాతం స్థానిక జిల్లా ప్రజలకు కొంత శాతం తెలంగాణ రాష్ట్ర ప్రాంత నిరుద్యోగులకు కొంత శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కనీసం ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తాత్కాలిక ఉద్యోగులను అతిపెద్ద పరిశ్రమ ఆయన కాజీపేట మల్టీపర్పస్ రైల్వే ఫ్యాక్టరీలో ఉద్యోగాలు కల్పిస్తే బాధ్యతాయుతంగా పనిచేయలేరని. కాబట్టి ఈ ప్రాంత ప్రజల అభిమతం మేరకు ఈ ప్రాంత ప్రజల కు కనీసం 68 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రంలో పొందుపరచి అందజేయడం జరిగింది. అదేవిధంగా దక్షిణ మధ్య రైల్వే లోని ఆరు డివిజన్లో విజయవాడ గుంతకల్ గుంటూరు డివిజన్లో కొత్త జోన్గా ఏర్పడినటువంటి దక్షిణ కోస్ట్ రైల్వే లోకి వెళ్లిపోవడమే కాకుండా, గతంలో వాల్టేర్ డివిజన్ ఎత్తివేసి దక్షిణ పోస్ట్ రైల్వే హెడ్ క్వార్టర్ గా ప్రకటన చేసి ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్లోని అక్కడి ప్రభుత్వం డిమాండ్ మేరకు మళ్లీ విశాఖపట్నం పేరుతో వారికి కొత్త డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తూ అదేవిధంగా ఇప్పుడు దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ నాందేడ్ డివిజన్లను మాత్రమే ఉన్నాయని. కనుక, గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజల అభిమతం కోసం మరియు తెలంగాణ రైల్వే జేఏసీ పోరాట స్ఫూర్తిని గౌరవిస్తూ దక్షిణ మధ్య రైల్వే లో 6 డివిజన్లు కలిపి ఉన్నప్పుడే కాజీపేట సబ్ డివిజన్ 42.8% శాతం లాభాలను ఇచ్చిన ఘనత కాజీపేటకు ఉంది కాబట్టి సికింద్రాబాద్ డివిజన్ ఈ జోన్ బై వెరిఫికేషన్ లో అతిపెద్ద డివిజన్ గా ఏర్పడిన కారణంగా పరిపాలన విజన్ లో రైల్వే అధికారులకు ఉద్యోగులకు అధిక భారం ఏర్పడుతుంది. కావున కాజీపేట ను మరొక రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని రాబోయే రోజుల్లో కాజీపేట రైల్వే డివిజన్ గా ఏర్పడితే భారత రైల్వేలోనే ఒక ఐకాన్ గా నిలుస్తుందని మా ఈ తెలంగాణ రైల్వే జేఏసీ వినతి మేరకు భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ దృష్టికి కేంద్ర రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్విని వైష్ణవి దృష్టికి అదేవిధంగా రైల్వే బోర్డు చైర్మన్ దృష్టికి మా న్యాయమైన వినతి కోరికను బండి సంజయ్ తీసుకువెళ్లి కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక ప్రజలకు అవకాశాల నిమిత్తం ఉన్న సమస్య పరిష్కారం చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. తెలంగాణ రైల్వే జేఏసీ వినతి పత్రం మేరకు సంభాషణ ను వినం రంగా స్వీకరించి రాదనుకున్న కోచ్ ఫ్యాక్టరీని తీసుకువచ్చి నిర్మాణం చేస్తుంది. అదేవిధంగా మనం కొంత ఓపికతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేద్దామని, తెలంగాణ జేఏసీ కోరిక మేరకు మీ సమస్యను భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి కి చేరవేసి ప్రత్యక్షంగా కలిసి సమిచితంగా ఉన్న మీ సమస్యలను వారి దృష్టికి చేరవేస్తానని బండి సంజయ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కొండ్రా నర్సింగరావు, రమేష్, నమిండ్ల మనోహర్, కాజపేట చిరు వ్యాపారులు తోనో, రాజు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ అనుబంధ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా బిల్లా తిరుపతిరెడ్డి

దేవరుప్పుల జులై 06 మేజర్ న్యూస్ (సూర్య):సిపిఐ అనుబంధ తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి నియమితులయ్యారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో సిపిఐ తెలంగాణ రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకోగా.. ఆ కమిటీలో దేవరుప్పుల మండలానికి ప్రాధాన్యం దక్కింది. సిపిఐ అనుబంధ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన ఉపాధ్యక్షులు బిల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై జిల్లా వ్యాప్త పోరాటాలకు కార్యాచరణ రూపొందించి రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని తెలిపారు.